'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

# రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 40 | గురువారం | 24.9.2026 | పేజీలు : 8 | వెల రూ. 2

Medchal Malkajgiri | Volume: 1 | Issue: 40 | Thursday | 24.9.2026 | Pages: 8 | Rate: 2



## ఖాజాగూడ జంక్షన్‌లో 60 రోజుల ఆంక్షలు

### పైప్‌లైన్ పనులతో ట్రాఫిక్‌కు బ్రేకులు

హైదరాబాద్ ఖాజాగూడ జంక్షన్‌లో సెప్టెంబర్ 26 నుంచి 60 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. 900 మి.మీ., 1,000 మి.మీ. వ్యాసం కలిగిన నీటి పైప్‌లైన్ పనుల కోసం ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి వైపు నుంచి నానక్‌రామ్‌గూడ రోడ్‌కు వెళ్లే సర్వీస్ రోడ్, ఫ్రీ లెఫ్ట్ మూసివేయనున్నారు. బయోడైవర్సిటీ వైపు నుంచి నానక్‌రామ్‌గూడకు వచ్చే వాహనాల రైట్ టర్న్‌ను కూడా నిలిపివేయనున్నారు. (వివరాలు 2లో..)



## క్యాబ్ ఎక్కుతుండగా ముద్దు

### సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి గార్డ్ వేధింపులు

హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలోని ఇందిరానగర్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై వేధింపులకు పాల్పడిన సెక్యూరిటీ గార్డును పోలీసులు అరెస్ట్ చేశారు. 24ఏళ్ల యువతి బుధవారం ఉదయం సుమారు 10.30గంటల సమయంలో కార్యాలయానికి వెళ్లేందుకు క్యాబ్ ఎక్కుతుండగా ఘటన చోటుచేసుకుంది. ఆమె క్యాబ్‌లోకి ఎక్కే సమయంలో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డు ఒక్కసారిగా ఆమెను పక్కకు లాగి బలవంతంగా ముద్దు పెట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. యువతి గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. (2లో..)




## ఆదివారం సెలవు కాదు..

• ఏంచక్కా వెళ్లొచ్చు • సండే తెరుచుకోనున్న బ్యాంకులు

బ్యాంకు ఖాతాదారులకు ఇబ్బందులు తగ్గించేందుకు సెప్టెంబర్ 27 ఆదివారం ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సాధారణంగా పనిచేయనున్నాయి. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) సెప్టెంబర్ 28 నుంచి 30వరకు మూడు రోజుల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. (వివరాలు 2లో..)

# యాదాద్రి విద్యుత్‌పై సీఎం ఫైర్

• దసరాలోపు పూర్తి ఉత్పత్తికి ఆదేశాలు • బొగ్గు సమస్యపై ఉన్నతాధికారులతో సమీక్ష


2లో..

హైదరాబాద్‌లోని ఎంసీ ఆర్‌హెచ్ఆర్డీలో విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి జీ9 రకం బొగ్గు అవసరమని అధికారులు వివరించారు. అయితే సింగరేణిలో జీ9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు ప్రస్తుతం లేవని, సమీప భవిష్యత్తులోనూ ఆ రకం బొగ్గు లభించే అవకాశం లేదని తెలిపారు. దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం తీవ్రంగా ప్రశ్నించారు.

## కరువు కాదు.. సర్కార్ వైఫల్యం: హరీశ్

ఎల్‌నినో కారణంగా కరువు ఏర్పడిందన్న ప్రభుత్వ వాదనను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. నాగర్‌కర్నూల్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏపీలో క్రాప్ హాలిడే లేకపోగా తెలంగాణలో మాత్రం ఆ పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. రెండు రాష్ట్రాలకు కృష్ణా, గోదావరి నదులే ఆధారమని గుర్తుచేస్తూ, నీటి లభ్యత కంటే నీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యమే



రైతుల ఇబ్బందులకు కారణమని ఆరోపించారు. (వివరాలు 2లో..)

## కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది

### ఎల్‌నినో కాదు.. ఎల్‌కాంగో: కేటీఆర్

రాష్ట్రంలో కరెంటు కష్టాలకు ఎల్‌నినో కారణం కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో బొగ్గు నిర్వహణలో లోపాలు చోటుచేసుకున్నాయని, సింగరేణి నిల్వలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. దాదాపు 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలపై ఇప్పటికే బీఆర్ఎస్ ఆధారాలతో ప్రశ్నలు లేవనెత్తిందని పేర్కొన్నారు. (వివరాలు 2లో..)





## ఇంటికే మీ సేవ

### తెలంగాణ కొత్త అడుగు డిజిటల్ గవర్నెన్స్‌కు కొత్త రూపం

ప్రభుత్వ సేవలను మరింత సులభంగా ప్రజల ఇంటి ముంగిటకే చేర్చేలా తెలంగాణ ప్రభుత్వం 'మీ సేవా డోర్ డెలివరీ సర్వీసెస్'ను ప్రారంభించింది. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. సాంకేతికతను పాలనతో అనుసంధానించి పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు తెలంగాణను డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. (వివరాలు 2లో..)



## ఇన్వెస్ట్ తెలంగాణలో సంస్కృతి జోష్

### పెట్టుబడులతో పాటు తెలంగాణ వైభవం

తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భవిష్యత్తు, ఆర్థిక ప్రగతిని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే ఈ సదస్సు విజయవంతం కావడంలో ప్రతి అధికారి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. (వివరాలు 2లో..)



## మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలు

### జూరాల నుంచి సాగునీటి విడుదల నీరు విడుదల చేసిన కర్ణాటక

జూరాల ప్రాజెక్టు నుంచి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అధికారులు నీటిని విడుదల చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో కుడి కాలువకు 350 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 750 క్యూసెక్కుల నీటిని వదిలారు. పంటలు కీలక దశలో ఉన్న నేపథ్యంలో రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. (వివరాలు 2లో..)



## బాలయ్య సినిమాతో ఇరాన్ కౌంటర్

### భగవంత్ కేసరి క్లిప్‌తో ట్రంప్‌పై సెటైర్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ ఇరాన్ వినూత్నంగా స్పందించింది. జింబాబ్వేలోని ఇరాన్ రాయబార కార్యాలయం నందమూరి బాలకృష్ణ నటించిన తెలుగు చిత్రం 'భగవంత్ కేసరి'లోని 58 సెకన్ల యాక్షన్ సీన్‌ను షేర్ చేస్తూ ట్రంప్‌పై సెటైర్ వేసింది. తుపాకులు, రక్షణ కవచాలతో రెండు వర్గాలు ఎదురెదురుగా నిలిచే సన్నివేశాన్ని పోస్టు చేస్తూ.. ఇరాన్‌ను అంతం చేస్తానని ట్రంప్ మాట్లాడుతున్నా, తమ దేశం రక్షణ లేనిది కాదని పేర్కొంది. అమెరికా పాలకులు హాలీవుడ్‌కు బదులుగా ఇటీవల 'బాలీవుడ్' సినిమాలు చూస్తున్నారంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. (2లో..)



## సీఈసీని అరెస్ట్ చేయాలి

### బెంగాల్‌లో రీపోలింగ్ పెట్టాలి కేంద్రానికి మమత బెనర్జీ డిమాండ్

పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణపై వివాదం ముదురుతోంది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న (వివరాలు 3లో..)

## సీఈసీ నిర్ణయంపై కమిషనర్ల అబ్జెక్షన్


3లో..

- విభేదాలతో రచ్చకెక్కిన ఎలక్షన్ కమిషన్
- జ్ఞానేశ్వర్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు
- 14 సార్లు ఇద్దరు సభ్యుల అభ్యంతరాలు
- కేంద్రంపై ఎదురుదాడికి సిద్ధమైన అపోజిషన్
- మోడీ సర్కారుకు మొదలైన కొత్త టెన్షన్

## ఎస్ఐఆర్ మూడో దశపై లవాసా ప్రశ్నలు



▪ భిన్నాభిప్రాయాలపై స్పష్టత కోరిన మాజీ ఈసీ

మాజీ ఎన్నికల కమిషనర్ అశోక్ లవాసా.. ఎన్నికల సంఘంలో నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయన్న వార్తల నేపథ్యంలో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినా నిర్ణయాలు (వివరాలు 2లో..)

# రేపు గణేశ్ నిమజ్జనం

# హైదరాబాద్ హైఅలర్ట్

◆ భారీ భద్రతా ఏర్పాట్లు

◆ 10 వేల కెమెరాలు.. 24 డ్రోన్లతో నిఘా

హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాల తుది ఘట్టమైన మహానిమజ్జన శోభాయాత్రకు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25న బాలాపూర్ గణేశ్ శోభాయాత్రతో కీలక ఘట్టం ప్రారంభం కానుంది. హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ, పొరుగు జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే మూడో రోజు నుంచే నగరంలోని పలు ప్రాంతాల్లో విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగుతోంది. తుది శోభాయాత్రను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు మూడు నెలల ముందే పోలీసు శాఖ కసరత్తు ప్రారంభించింది. జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి, అగ్నిమాపక, హైడ్రా విభాగాలతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు. 14,929 గణేశ్ మండపాలకు ఆన్‌లైన్ అనుమతులు ఇచ్చి జియో ట్యాగింగ్ చేశారు. ఇప్పటివరకు 32,878 విగ్రహాల నిమజ్జనం పూర్తైంది.


వివరాలు2లో..

## 25న ప్రభుత్వ సెలవు

గణేశ్ నిమజ్జన మహాశోభాయాత్ర నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 25న శుక్రవారం హైదరాబాద్‌సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. ఈ సెలవుకు బదులుగా నవంబర్ 14న రెండో శనివారం పనిదినంగా ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. నిమజ్జన వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసు శాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది.

• హైకోర్టు సెలవు

హైదరాబాద్, సికింద్రాబాద్‌లో సెప్టెంబర్ 25న జరగనున్న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. శుక్రవారం హైకోర్టుతో పాటు జంట నగరాలు, పరిసర ప్రాంతాల్లోని న్యాయస్థానాలకు సెలవు ప్రకటించింది. నిమజ్జన వేడుకల సందర్భంగా భారీగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సెలవుకు ప్రత్యామ్నాయంగా డిసెంబర్ 5 శనివారాన్ని హైకోర్టు పనిదినంగా ప్రకటించింది.



## జై జై గణేషా.. బై బై గణేషా..

### మహా గణపతికి నిమజ్జనంతో రెస్ట్ మొదలవుతుంది వేల కోట్ల ట్విస్ట్

5లో..

వీధుల్లో వెలుగులు తగ్గుతున్నాయి.. డీజేలు మౌనమవుతున్నాయి.. తీన్మార్ మేళాలు ఆగబోతున్నాయి.. గణపయ్య నిమజ్జనానికి సిద్ధమవుతున్నాడు! కానీ ఈ వీడ్కోలు వెనుక దాగి ఉన్న అసలు కథ తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోవాల్సిందే. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ పల్లెల వరకు గణేష్ ఉత్సవం భక్తి పండుగను దాటి వేల కోట్ల రూపాయల ఆర్థిక చక్రంగా ఎలా మారింది? మండపంలో వెలిగే ఒక్క బల్బు నుంచి భారీ విగ్రహం వరకు.. ప్రసాదం నుంచి పూల దండల వరకు.. డీజే నుంచి లారీ వరకు.. ఎన్ని రంగాలకు పని దొరికింది? హైదరాబాద్‌లో ఈసారి గణేష్ ఉత్సవాల వ్యాపారం ₹10 వేల కోట్లను దాటుతుందన్న అంచనాల వెనుక అసలు లెక్కేంటి? లక్షలాది కుటుంబాలకు ఈ పండుగ ఎలా ఆదాయాన్ని అందించింది? దేశవ్యాప్తంగా గణపతి ఉత్సవాల ఆర్థిక పరిమాణం ఎంత? ముంబై నుంచి హైదరాబాద్ వరకు గణపయ్య ఎలా ఒక భారీ ప్రజా శక్తిగా ఎదిగాడు? అంతకంటే ఆసక్తికరంగా.. విగ్రహం నిమజ్జనం తర్వాత కూడా గణపతి సృష్టించిన ఆర్థిక అలలు ఎందుకు కొనసాగుతాయి? రేపు గణపయ్యకు వీడ్కోలు.. కానీ ఆయన వదిలి వెళ్తున్న వేల కోట్ల కథ మాత్రం ఇప్పుడు మొదలవుతోంది!

## గణేశ్ నిమజ్జనానికి మద్యం బంద్



గణేశ్ నిమజ్జన శోభాయాత్ర నేపథ్యంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో 24 గంటల పాటు మద్యం విక్రయాలపై ఆంక్షలు విధించారు. సెప్టెంబర్ 25 ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 26 ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు, రిటైల్ మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, పబ్బులు మూసివేయనున్నారు. లక్షలాది మంది భక్తులు శోభాయాత్రకు తరలివచ్చే నేపథ్యంలో శాంతిభద్రతలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసు కమిషనర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం కింద ఈ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్బులకు ఈ నిషేధం నుంచి మినహాయింపు ఇచ్చారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. భారీ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయడం ద్వారా రద్దీ ప్రాంతాల్లో పరిస్థితులను నియంత్రించడమే ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు.

# ఇంటికే మీ సేవ

- తెలంగాణ కొత్త అడుగు
- డిజిటల్ గవర్నెన్స్‌కు కొత్త రూపం



సాంకేతికతను పాలనతో అనుసంధానించి పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు తెలంగాణను డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రజలు కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గేలా ఈ విధానాన్ని రూపొందించారు.

**1100కు కాల్.. ఇంటికే సేవలు**

1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయడం లేదా మీ సేవా పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా పౌరులు ఈ సేవలను పొందవచ్చు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఈసీ కాపీలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లు, పోలీస్ శాఖకు సంబంధించిన సేవలు ఇందులో ఉన్నాయి. తొలి దశలో ఎంపిక చేసిన క్యూర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా సేవలు అమలు చేస్తున్నారు. ఇందుకోసం 70 మందికి పైగా మీ సేవా ఏజెంట్లు, వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రజల స్పందనను బట్టి రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు సేవలను విస్తరించనున్నారు.

# హైదరాబాద్ హైఅలర్ట్

- భారీ భద్రతా ఏర్పాట్లు
- 10 వేల కెమెరాలు.. 24 డ్రోన్లతో నిఘా



టెక్నాలజీతో కట్టుదిట్టమైన నిఘా

శోభాయాత్ర మార్గంలో ప్రతి కదలికను పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతిక వ్యవస్థను రంగంలోకి దించారు. 10 వేల సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించారు. 24 డ్రోన్లు, దాదాపు 100 హైరైజ్ కెమెరాలతో నిరంతర నిఘా కొనసాగనుంది. ప్రధాన జలాశయాల వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను సిద్ధంగా ఉంచారు. భద్రత కోసం హైదరాబాద్ కమిషనరేట్‌కు చెందిన దాదాపు 28 వేల మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారు. ఇతర జిల్లాల నుంచి మరో 8,142 మంది సిబ్బందిని రప్పించారు. 4 ఆర్ఏఎఫ్ కంపెనీలు, 2 సీఆర్‌పీఎఫ్ కంపెనీలు, 53 బీడీ బృందాలను కూడా మోహరించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలు, సౌండ్ మిక్సర్లు, అధిక శబ్ద పరికరాలు, బాణసంచాపై నిషేధం అమల్లో ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే పరికరాలను స్వాధీనం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం 26 షీటీమ్స్ బృందాలు ప్రత్యేకంగా విధుల్లో ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, షీటీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555ను సంప్రదించాలని సూచించారు. ప్రజలు సంయమనం పాటించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సీపీ వీసీ సజ్జనార్ కోరారు. సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు, పుకార్లను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. హైదరాబాద్ గంగాజమునా తెహజీబ్‌ను కాపాడుతూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలు

- జూరాల నుంచి సాగునీటి విడుదల
- నీరు విడుదల చేసిన కర్ణాటక



జూరాల ప్రాజెక్టు నుంచి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అధికారులు నీటిని విడుదల చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో కుడి కాలువకు 350 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 750 క్యూసెక్కుల నీటిని వదిలారు. పంటలు కీలక దశలో ఉన్న నేపథ్యంలో రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లా ఆయకట్టు రైతులకు కొంత ఊరట లభించింది.

**నీటి లభ్యతను బట్టి నిర్ణయం**

కర్ణాటక నుంచి అదనపు నీరు వస్తే ఆయకట్టు పరిధిలో మరిన్ని పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం విడుదలైన నీటిని రైతులు పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టేందుకు అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. పంటలకు సకాలంలో నీరు అందించడం, సాగు విస్తీర్ణాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యంగా ఉందని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.

# ఖాజాగూడ జంక్షన్‌లో 60 రోజుల ఆంక్షలు

## పైప్‌లైన్ పనులతో ట్రాఫిక్‌కు బ్రేకులు



హైదరాబాద్ ఖాజాగూడ జంక్షన్‌లో సెప్టెంబర్ 26 నుంచి 60 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. 900 మి.మీ., 1,000 మి.మీ. వ్యాసం కలిగిన నీటి పైప్‌లైన్ పనుల కోసం ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి వైపు నుంచి నానక్‌రామ్‌గూడ రోడ్‌కు వెళ్లే సర్వీస్ రోడ్, ఫ్రీ లెఫ్ట్ మూసివేయనున్నారు. బయోడైవర్సిటీ వైపు నుంచి నానక్‌రామ్‌గూడకు వచ్చే వాహనాల రైట్ టర్న్‌ను కూడా నిలిపివేయనున్నారు. దీంతో జంక్షన్ పరిసరాల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.

**వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు**

షేక్‌పేట్ ఫ్లైఓవర్ నుంచి ఖాజాగూడ వైపు వచ్చే వాహనాలను కిమ్స్ ఆస్పత్రికి ముందున్న టింబర్‌లేక్ కాలనీ రోడ్ మీదుగా నానక్‌రామ్‌గూడ రోడ్‌కు మళ్లించనున్నారు. షేక్‌పేట్ ఫ్లైఓవర్ కింద నుంచి వచ్చే వాహనాలకు హైటెన్షన్ రోడ్‌ను ప్రత్యామ్నాయంగా సూచించారు. గచ్చిబౌలి, బయోడైవర్సిటీ లెవల్-1 ఫ్లైఓవర్ వైపు నుంచి వచ్చే వాహనాలను పక్వాన్ యూటర్న్ వద్ద మళ్లించి ఖాజాగూడ లేక్ రోడ్ మీదుగా పంపనున్నారు. ఐటీ ఉద్యోగులు, నిత్య ప్రయాణికులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని ప్రయాణ సమయాన్ని ప్లాన్ చేసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

# ఆదివారం సెలవు కాదు..

- ఏంచక్కా వెళ్లొచ్చు
- సండే తెరుచుకోనున్న బ్యాంకులు

బ్యాంకు ఖాతాదారులకు ఇబ్బందులు తగ్గించేందుకు సెప్టెంబర్ 27 ఆదివారం ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సాధారణంగా పనిచేయనున్నాయి. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఐదు రోజుల బ్యాంకింగ్ వారం అమలు చేయడం సహా పలు డిమాండ్లతో యూఎఫ్‌బీయూ సమ్మెకు సిద్ధమైంది. ఈ సమ్మె బ్యాంకింగ్ రంగ అర్ధవార్షిక ముగింపు సమయంలో జరగనుండటంతో ఖాతాదారుల సేవలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. యూఎఫ్‌బీయూ దేశంలోని సుమారు 90 శాతం బ్యాంకింగ్ సిబ్బందికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొంది.

**ఆర్‌బీఐ అనుమతితో సేవలు కొనసాగింపు**

సెప్టెంబర్ 27న బ్యాంకు శాఖలు, కార్యాలయాలు, ఏటీఎం లింక్ శాఖలు, కరెన్సీ చెస్ట్‌లు పూర్తిస్థాయిలో పనిచేసేందుకు ఆర్‌బీఐ అనుమతి ఇచ్చింది. ఖాతాదారుల సౌకర్యమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం తెలిపింది. సమ్మెను వాయిదా వేయాలని ప్రభుత్వం, బ్యాంకు యాజమాన్యాలు యూనియన్లను కోరాయి. అత్యవసర బ్యాంకింగ్ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించాయి. సమ్మె తేదీల్లో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని బ్యాంకులు ఖాతాదారులకు సూచించాయి.

## క్యాబ్ ఎక్కుతుండగా ముద్దు

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గార్డ్ వేధింపులు

హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలోని ఇందిరానగర్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై వేధింపులకు పాల్పడిన సెక్యూరిటీ గార్డును పోలీసులు అరెస్ట్ చేశారు. 24 ఏళ్ల యువతి బుధవారం ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో కార్యాలయానికి వెళ్లేందుకు క్యాబ్ ఎక్కుతుండగా ఘటన చోటుచేసుకుంది. ఆమె క్యాబ్‌లోకి ఎక్కే సమయంలో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డు ఒక్కసారిగా ఆమెను పక్కకు లాగి బలవంతంగా ముద్దు పెట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. యువతి గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించింది.

**సీసీటీవీతో నిందితుడి గుర్తింపు**

ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. ఝార్ఖండ్‌కు చెందిన 25 ఏళ్ల రాజ్‌కుమార్ ఇందిరానగర్‌లోని ఓ రెస్టారెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నట్లు విచారణలో తేలింది. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులు, నిందితుడి కదలికలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**మహిళల భద్రతపై మరోసారి దృష్టి**

ఈ ఘటన నేపథ్యంలో మహిళల భద్రత అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఇటీవల మహిళలపై జరిగిన రెండు ఘటనలపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ పోలీసు ఉన్నతాధికారుల నుంచి నివేదిక కోరింది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో మత్తు పదార్థాల ప్రభావంలో ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఈ నెల ప్రారంభంలో ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహిళలు, బాలికలపై నేరాలను అడ్డుకునేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# యాదాద్రి విద్యుత్‌పై సీఎం ఫైర్

- దసరాలోపు పూర్తి ఉత్పత్తికి ఆదేశాలు
- బొగ్గు సమస్యపై ఉన్నతాధికారులతో సమీక్ష



హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి జీ9 రకం బొగ్గు అవసరమని అధికారులు వివరించారు. అయితే సింగరేణిలో జీ9 బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు ప్రస్తుతం లేవని, సమీప భవిష్యత్తులోనూ ఆ రకం బొగ్గు లభించే అవకాశం లేదని తెలిపారు. దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం తీవ్రంగా ప్రశ్నించారు. జీ9 బొగ్గు అందుబాటులో లేని పరిస్థితిలో అదే సాంకేతికతతో యాదాద్రి ప్లాంట్‌ను ఎలా నిర్మించారని నిలదీశారు.

**రూ.40 వేల కోట్ల అదనపు భారం**

యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని బొగ్గు గనుల వద్దే నిర్మించకుండా దూరంగా ఏర్పాటు చేయడంపైనా సీఎం, డిప్యూటీ సీఎం అధికారులను వివరణ కోరారు. పిట్ హెడ్ ప్లాంట్‌గా నిర్మించి ఉంటే రవాణా భారం తగ్గేదని పేర్కొన్నారు. రాజకీయ కారణాలతోనే గత ప్రభుత్వం ఈ ప్లాంట్‌ను గనులకు దూరంగా నిర్మించిందని అధికారులు వెల్లడించారు. యాదాద్రికి బొగ్గు తరలింపు వల్ల రాష్ట్రంపై దాదాపు రూ.40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. సింగరేణి నుంచి జీ9 బొగ్గు అందించే అవకాశాలపై కూడా సీఎం ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి నుంచి ఆ రకం బొగ్గు సరఫరా కాలేదని అధికారులు వివరించారు. ఇప్పటికే సింగరేణిలో 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని తెలిపారు.

**ఇతర వనరుల నుంచి బొగ్గు కొనుగోలు**

రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలు చర్యలు వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డితో తక్షణమే చర్చలు జరపాలని భట్టి విక్రమార్కకు సీఎం సూచించారు. బొగ్గు సరఫరాపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించి యాదాద్రి ప్లాంట్ ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. దసరాలోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తిసామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఇన్వెస్ట్ తెలంగాణలో సంస్కృతి జోష్

## పెట్టుబడులతో పాటు తెలంగాణ వైభవం



సచివాలయంలో బుధవారం జరిగిన సన్నాహక సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమ్మిట్ ఏర్పాట్లు, విస్తృత ప్రచారం, రోడ్‌షోల నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణను డిప్యూటీ సీఎం ఖరారు చేశారు. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలను ఆకర్షించేలా సదస్సు నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో కొత్త అవకాశాలు, ఉపాధి, పారిశ్రామిక వృద్ధికి ఊతమిచ్చేలా సదస్సును కీలక వేదికగా మలచాలని ప్రభుత్వం భావిస్తోంది.

**3 వేల మంది అతిథులకు ప్రత్యేక అనుభూతి**

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను కేవలం పెట్టుబడుల ఆకర్షణకు పరిమితం చేయకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రత్యేకతలను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా తీర్చిదిద్దాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఫైవ్‌స్టార్ హోటళ్ల వాతావరణం ఎక్కడైనా సాధారణంగానే ఉంటుందని, తెలంగాణ ప్రత్యేకతను విదేశీ, జాతీయ ప్రతినిధులకు చూపించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా ఉండాలని స్పష్టం చేశారు. బతుకమ్మ పండుగ వైభవం, తెలంగాణ సంప్రదాయాలు, స్థానిక వంటకాలను ప్రత్యేకంగా ప్రదర్శించాలని అధికారిణి హరిచందనకు సూచించారు. సాంస్కృతిక శాఖతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని ఆదేశించారు. సమ్మిట్‌కు రాష్ట్రంతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాలు, విదేశాల నుంచి సుమారు 2,000నుంచి 3,000మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. వారికి తెలంగాణ సంస్కృతి ఒక దృశ్యకావ్యంలా కనిపించేలా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించాలని మంత్రి సూచించారు.

# కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది

## ఎల్‌నినో కాదు.. ఎల్‌కాంగో: కేటీఆర్



రాష్ట్రంలో కరెంటు కష్టాలకు ఎల్‌నినో కారణం కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో బొగ్గు నిర్వహణలో లోపాలు చోటుచేసుకున్నాయని, సింగరేణి నిల్వలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. దాదాపు 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలపై ఇప్పటికే బీఆర్ఎస్ ఆధారాలతో ప్రశ్నలు లేవనెత్తిందని పేర్కొన్నారు. అధికారిక రికార్డుల్లో కనిపించిన బొగ్గు వాస్తవంగా ఎక్కడ ఉందనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది'' అంటూ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. విద్యుత్ కోతలకు కారణమేంటని ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావమని చెబుతోందని.. కానీ కోతలకు కారణం, వాతావరణ పరిస్థితుల కారణంగా కాదని, 'కాంగ్‌నినో' ప్రభావంతోనే కరెంట్ కోతలు ఎదురవుతున్నాయని ఎద్దేవా చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు కొరత ప్రభావంతో విద్యుత్ ఉత్పత్తిపై ఒత్తిడి పెరిగిందని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కోకు నాసిరకం బొగ్గు సరఫరా చేయడం వల్ల రూ.2,900 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. 2025-26లో నాసిరకం బొగ్గు కారణంగా జెన్‌కోకు సుమారు 4,338 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి నష్టం, దాదాపు రూ.2,900 కోట్ల ఆర్థిక నష్టం నమోదైనట్లు ఇంధన శాఖ అధికారులు వెల్లడించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. బొగ్గు నాణ్యత, నిల్వల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కరువు కాదు.. సర్కార్ వైఫల్యం: హరీశ్



ఎల్‌నినో కారణంగా కరువు ఏర్పడిందన్న ప్రభుత్వ వాదనను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. నాగర్‌కర్నూల్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏపీలో క్రాప్ హాలిడే లేకపోగా తెలంగాణలో మాత్రం ఆ పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. రెండు రాష్ట్రాలకు కృష్ణా, గోదావరి నదులే ఆధారమని గుర్తుచేస్తూ, నీటి లభ్యత కంటే నీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యమే రైతుల ఇబ్బందులకు కారణమని ఆరోపించారు. పాలమూరుకు సమీపంలోనే కృష్ణా జలాలు ఉన్నా సాగుకు పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నారు.

**కల్వకుర్తిపై హరీశ్ కీలక ప్రశ్నలు**

కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఐదు మోటార్లకు బదులు మూడు మోటార్లనే నడుపుతున్నారని, అవి కూడా రోజుకు సుమారు ఎనిమిది గంటలే పనిచేస్తున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఐదు మోటార్లు 24గంటలు పనిచేస్తే 4,000క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయవచ్చని, ప్రస్తుతం సుమారు 800 క్యూసెక్కులకే పరిమితమవుతున్నారని ఆయన ఆరోపించారు. నీరు, ప్రాజెక్టుల సామర్థ్యం ఉన్నా వినియోగం జరగడం లేదని విమర్శించారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై గతంలోనూ హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## బాలయ్య సినిమాతో ఇరాన్ కౌంటర్

# భగవంత్ కేసరి క్లిప్‌తో ట్రంప్‌పై సెటైర్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను టార్గెట్ చేస్తూ ఇరాన్ వినూత్నంగా స్పందించింది. జింబాబ్వేలోని ఇరాన్ రాయబార కార్యాలయం నందమూరి బాలకృష్ణ నటించిన తెలుగు చిత్రం 'భగవంత్ కేసరి'లోని 58 సెకన్ల యాక్షన్ సీన్‌ను షేర్ చేస్తూ ట్రంప్‌పై సెటైర్ వేసింది. తుపాకులు, రక్షణ కవచాలతో రెండు వర్గాలు ఎదురెదురుగా నిలిచే సన్నివేశాన్ని పోస్టు చేస్తూ.. ఇరాన్‌ను అంతం చేస్తానని ట్రంప్ మాట్లాడుతున్నా, తమ దేశం రక్షణ లేనిది కాదని పేర్కొంది. అమెరికా పాలకులు హాలీవుడ్‌కు బదులుగా ఇటీవల 'బాలీవుడ్' సినిమాలు చూస్తున్నారంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది.

**యూఎన్ వేదికగా ట్రంప్ హెచ్చరిక**

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. ఒప్పందం కుదిరితే ఇరాన్ పునర్నిర్మాణానికి అవకాశం ఉంటుందని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని చెప్పారు. ఒప్పందం లేకపోతే ఇరాన్‌ను 'అంతం' చేసే పరిస్థితి రావచ్చని వ్యాఖ్యానించారు. దాదాపు ఏడు నెలలుగా కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు రావడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది.

**బెదిరింపుల మధ్య చర్చల బాట**

ఓవైపు మాటల యుద్ధం కొనసాగుతుండగానే మరోవైపు అమెరికాఇరాన్ మధ్య దౌత్య ప్రయత్నాలు సాగుతున్నాయి. న్యూయార్క్‌లో యూఎన్ సమావేశాల సందర్భంగా అమెరికా ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ ఇరాన్ ప్రతినిధులతో సుమారు మూడు గంటలపాటు చర్చలు జరిపినట్లు ట్రంప్ వెల్లడించారు. సమావేశం సానుకూలంగా సాగిందని పేర్కొన్నారు. పోర్టులపై ఆంక్షల తొలగింపు, స్తంభింపజేసిన ఆస్తుల విడుదల వంటి అంశాలను ఇరాన్ ప్రస్తావిస్తోంది. దీంతో ఒకవైపు బెదిరింపులు.. మరోవైపు చర్చలతో అమెరికాఇరాన్ వ్యవహారం ఆసక్తికర మలుపు తిరిగింది.

# ఎస్ఐఆర్ మూడో దశపై లవాసా ప్రశ్నలు

## భిన్నాభిప్రాయాలపై స్పష్టత కోరిన మాజీ ఈసీ



భిన్నాభిప్రాయాలు సంస్థాగత చర్చల్లో సాధారణమేనని ఈసీ చెబుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై పారదర్శకత అవసరమని లవాసా పేర్కొన్నారు. 2019లో తాను కూడా కొన్ని ఈసీ నిర్ణయాలపై అధికారికంగా విభేదాలు నమోదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

**ఫారమ్ 6 నుంచి ఎస్ఐఆర్ వరకు అభ్యంతరాలు**

కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారమ్ 6లో మార్పులు చట్టబద్ధ ప్రక్రియ లేకుండా చేయలేరని లవాసా స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మూడో దశలో ఓటర్ల మ్యాపింగ్, లాజికల్ డిస్క్రెపెన్సీలపై స్పష్టత లేదని పేర్కొంటూ ఈ దశను నిలిపివేయాలని కోరారు. రెండో దశ అనంతరం పశ్చిమ బెంగాల్‌లో దాఖలైన అప్పీళ్లలో 93 శాతం ఓటర్లకు అనుకూలంగా పరిష్కారమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇది తొలగింపుల ప్రక్రియపై ప్రశ్నలు రేకెత్తిస్తోందని అభిప్రాయపడ్డారు. అర్హులైన ఓటర్ల పేర్లను వేగంగా పునరుద్ధరించే వ్యవస్థ ఉండాలని సూచించారు.

**ఈసీది ఏకగ్రీవ నిర్ణయాలేనన్న వాదన**

ఇక గత ఏడాది తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే జరిగాయని ఎన్నికల సంఘం చెబుతోంది. లిఖితపూర్వక నోట్లు, సూచనలు, సాంకేతిక అభిప్రాయాలు సాధారణ సంస్థాగత చర్చల్లో భాగమని స్పష్టం చేసింది. ఎస్ఐఆర్ లక్ష్యం చనిపోయిన, డూప్లికేట్ వంటి అనర్హ ఓటర్ల పేర్లను గుర్తించి ఓటర్ల జాబితాను సరిదిద్దడమేనని ఈసీ ప్రక్రియలో పేర్కొంటోంది.




## ఏపీ హైకోర్టులో ఐదుగురికి శాశ్వత హోదా

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురికి శాశ్వత హోదా లభించింది. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుకు కేంద్రం బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో జస్టిస్ మహేశ్వరరావు కుంచం, జస్టిస్ తోట చంద్ర ధన శేఖర్, జస్టిస్ చల్లా గుణ రంజన్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు ఇకపై శాశ్వత న్యాయమూర్తులుగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. కొలీజియం సమావేశంలో చేసిన సిఫార్సుకు కేంద్రం ఆమోద ముద్ర వేయడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. వీరిలో జస్టిస్ మహేశ్వరరావు కుంచం, జస్టిస్ తోట చంద్ర ధన శేఖర్, జస్టిస్ చల్లా గుణరంజన్ 2024 అక్టోబర్ 28న అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు 2025 జనవరి 24న అదనపు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. తాజాగా కేంద్ర ఆమోదంతో ఐదుగురి పదవులు శాశ్వతంగా మారాయి.




## ముంబైలో పీఏసీ కీలక సమీక్ష సమావేశాలు

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ స్టడీ టూర్‌లో భాగంగా ముంబైలో కీలక సమావేశాలు నిర్వహించింది. ట్రిడెంట్ హోటల్‌లో కమిటీ చైర్మన్ కె.సి. వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన భేటీల్లో పౌర విమానయానం, రైల్వే శాఖలకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. పౌర విమానయాన శాఖ సమావేశంలో ప్రజా మౌలిక వసతులు, ప్రజా సేవలపై విధించే రుసుములు, టారిఫ్‌లు, వినియోగదారుల చార్జీలు, వాటి నియంత్రణపై సమీక్ష జరిగింది. ఈ చర్చల్లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ, బీసీఏఎస్, ఏఏఐ, మహారాష్ట్ర ప్రభుత్వం, ఇతర సంబంధిత సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రైల్వే శాఖతో జరిగిన సమావేశంలో కాగ్ నివేదిక నం.31, 2026 ఆధారంగా నాన్‌సబర్బన్ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలు, పారిశుధ్యంపై చర్చించారు. రైల్వే బోర్డు, సెంట్రల్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే ప్రతినిధులు వివరాలు అందించారు. పీఏసీ సభ్యులు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, అధికారులు సమావేశాల్లో పాల్గొని సంబంధిత అంశాలపై సమీక్షించారు.

## తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా సునీల్ బన్సల్



బీజేపీ దేశవ్యాప్తంగా చేపట్టిన సంస్థాగత మార్పుల్లో భాగంగా తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా సునీల్ బన్సల్‌ను కొనసాగించింది. పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కూడా ఆయనకే అప్పగించింది. తెలంగాణకు అభయ్ పాటిల్, రేఖా శర్మలను సహ ఇన్‌ఛార్జ్‌లుగా నియమించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇన్‌ఛార్జ్‌లు, సహ ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించారు. ఉత్తరప్రదేశ్‌కు వినోద్ తావ్డేను ఇన్‌ఛార్జ్‌గా నియమించి, జగదీశ్ పటేల్, మేధా కులకర్ణి, ప్రదీప్ వర్మ, అనంత్ ఓజాలను సహ ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. రామ్ మాధవ్‌కు ఉత్తరాఖండ్, తమిళనాడు బాధ్యతలు దక్కాయి. స్మృతి ఇరానీకి హరియాణా, ఛత్తీస్‌గఢ్ బాధ్యతలు అప్పగించారు. హరీశ్ ద్వివేదీ బిహార్, కర్ణాటక ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. గుజరాత్‌కు తరుణ్ చుగ్, హిమాచల్‌ప్రదేశ్‌కు శ్రీకాంత్ శర్మ, ఢిల్లీకి వినయ్ సహస్రబుద్ధేను నియమించారు.

## జనసేన తెలంగాణలో
## ప్రేమ్‌కుమార్‌కు కొత్త బాధ్యతలు



తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణకు సంబంధించి జాయినింగ్ కమిటీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌ను రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్‌గా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. గత కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసి మొత్తం 10 మంది సభ్యులతో సవరించిన కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలతో సమన్వయం చేయడం కమిటీ ప్రధాన బాధ్యతగా ఉండనుంది. చేరికల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, వివరాలను పరిశీలించడం, పార్టీ నాయకత్వంతో సమన్వయం చేయడం వంటి అంశాలపై కమిటీ దృష్టి సారించనుంది. గత ఎన్నికల్లో ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. గత కొంతకాలంగా జాయినింగ్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీలో చేరాలనుకునే వారితో సమన్వయం చేస్తున్నారు. తాజా బాధ్యతలతో తెలంగాణలో జనసేన సంస్థాగత విస్తరణకు ఆయన నాయకత్వం వహించనున్నారు.

## టెక్కలిలో రైలు ఢీకొని నలుగురు మృతి

శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రవివలస సమీపంలో విషాదం చోటుచేసుకుంది. రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 17 ఏళ్ల నలుగురు విద్యార్థులు మృతిచెందగా, మరో విద్యార్థి గాయపడ్డాడు. మృతులను గంగువాడ విశాఖరావు, జన్ని దిలీప్‌కుమార్, జన్ని శరత్‌కుమార్, సవర శివగా గుర్తించారు. గంగువాడ సల్మాన్‌రాజు గాయాలతో టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. భారీ వర్షాల కారణంగా కళాశాలకు సెలవు ఉండటంతో విద్యార్థులు రైల్వే ట్రాక్ సమీపానికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ప్రకృతి అవసరాల కోసం వెళ్లామని గాయపడిన సల్మాన్‌రాజు చెప్పగా, చెరువులో చేపలు పట్టి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. తక్కువ దృశ్యమానత కారణంగా రైలు రాకను గమనించలేకపోయారని సమాచారం. రూర్కెలా నుంచి గుణుపూర్ వెళ్తున్న రైలు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వారిని ఢీకొట్టింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థుల మృతిపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

### సీఈసీ నిర్ణయంపై

# కమిషనర్ల అబ్జెక్షన్

- విభేదాలతో రచ్చకెక్కిన ఎలక్షన్ కమిషన్
- జ్ఞానేశ్వర్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు
- 14 సార్లు ఇద్దరు సభ్యుల అభ్యంతరాలు
- కేంద్రంపై ఎదురుదాడికి సిద్ధమైన అపోజిషన్
- మోడీ సర్కారుకు మొదలైన కొత్త టెన్షన్

ఎన్నికల సంఘంలో ఇద్దరు కమిషనర్లు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని ఈసీలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సార్లు వివిధ నిర్ణయాలపై అభ్యంతరాలు నమోదు చేసినట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు, ఓటర్ల జాబితా నిర్వహణ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలపై వారు ప్రశ్నలు లేవనెత్తినట్లు పేర్కొంది. కొన్ని చర్యలను వారు "అనధికారికం, చట్టవిరుద్ధం"గా అభివర్ణించినట్లు నివేదిక తెలిపింది.

#### ఫారమ్-6 మార్పుపై అభ్యంతరం

కొత్త ఓటర్లు నమోదు చేసుకునే ఫారమ్ 6లో ఎస్ఐఆర్‌కు సంబంధించిన కొత్త ప్రశ్నలను చేర్చడంపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు నివేదికలో వెల్లడైంది. దరఖాస్తుదారు, వారి తల్లిదండ్రులు, తాతముత్తాతల పేర్లు గత ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాలో ఉన్నాయా అనే వివరాలను అడిగేలా ఫారమ్‌ను మార్చినట్లు పేర్కొంది. ఇలాంటి మార్పు చేయాలంటే సంబంధిత నిబంధనల్లో సవరణ అవసరమని వివేక్ జోషి మేలోనే అభిప్రాయపడ్డారని, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆగస్టులో ఈ మార్పును "అనధికారికం, చట్టవిరుద్ధం"గా పేర్కొన్నారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తెలిపింది. ఓటర్ల డేటాబేస్‌పై రాష్ట్రస్థాయి అధికారులకు పూర్తి ప్రాప్యత లేకపోవడంపైనా ఇద్దరు కమిషనర్లు ఆందోళన వ్యక్తం చేసినట్లు నివేదిక పేర్కొంది.




#### ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల తీవ్ర డిమాండ్లు

ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి. సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని స్వయంగా పరిగణనలోకి తీసుకుని నిష్పాక్షిక విచారణ జరపాలని పలువురు ప్రతిపక్ష నేతలు కోరారు. పశ్చిమ బెంగాల్ ఎస్ఐఆర్‌లో ఓటర్ల పేర్ల తొలగింపు, పునరుద్ధరణకు సంబంధించిన అప్పీళ్లపైనా ప్రశ్నలు తలెత్తాయి. అక్కడ 38.31 లక్షల అప్పీళ్లు దాఖలైనట్లు ఈసీ సుప్రీంకోర్టుకు తెలిపింది. మరోవైపు, ఈసీ మాత్రం గత ఏడాది తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే జరిగాయని స్పష్టం చేసింది. ఇద్దరు కమిషనర్ల అభిప్రాయాలు సాధారణ సంస్థాగత చర్చల్లో భాగమని పేర్కొంది.

#### గోవా ఘటనతో మరిన్ని ప్రశ్నలు

ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతిక వ్యవస్థ పాత్రపైనా ఇద్దరు కమిషనర్లు ప్రశ్నలు లేవనెత్తినట్లు నివేదిక తెలిపింది. గోవాలో స్థానిక ఎన్నికల అధికారులు అర్హులుగా గుర్తించిన 97 మంది ఓటర్ల పేర్లను సాఫ్ట్‌వేర్‌లో నిర్ణయం నమోదు చేసే అవకాశం లేకపోవడంతో తుది జాబితాలో చేర్చలేకపోయిన ఘటనను కూడా వారు ప్రస్తావించినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా మార్పులు, ఎస్ఐఆర్ విధానం, ఫారమ్ 6 మార్పులు, ఈసీ అంతర్గత నిర్ణయ ప్రక్రియపై పారదర్శకత అవసరమన్న డిమాండ్లు పెరిగాయి. అయితే, ఈసీ తన నిర్ణయాలు చట్టబద్ధ ప్రక్రియ ప్రకారమే జరిగాయని చెబుతోంది.



## సీఈసీని అరెస్ట్ చేయాలి

- బెంగాల్‌లో రీపోలింగ్ పెట్టాలి
- కేంద్రానికి మమత బెనర్జీ డిమాండ్

పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణపై వివాదం ముదురుతోంది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న మీడియా కథనం నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా కొనసాగినంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి నేతలు త్వరలో సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చిస్తారని తెలిపారు.

**30 లక్షల పేర్ల తొలగింపుపై ఆరోపణలు**

టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేశారు. బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు హర్యానా, బిహార్‌లోనూ జరిగాయని పేర్కొంటూ సీఈసీపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఇవన్నీ టీఎంసీ నేతలు చేసిన ఆరోపణలేనని గమనించాలి. ఇదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కొన్ని ఆపరేషనల్ అంశాలు, సూచనలు చేశారని ఎన్నికల సంఘం వెల్లడించింది.

## తిరుగుబాటు ఎంపీలపై సుప్రీం వ్యాఖ్యలు

- స్పీకర్‌కు గడువు విధించని ధర్మాసనం



టీఎంసీకి చెందిన 20 మంది తిరుగుబాటు ఎంపీల అనర్హత పిటిషన్లపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సుప్రీంకోర్టు బుధవారం నిర్దిష్ట గడువు విధించలేదు. స్పీకర్ అనర్హత ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారంటూ టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం విచారణ చేపట్టింది. స్పీకర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. ఆయన షెడ్యూల్‌ను సుప్రీంకోర్టు నిర్ణయించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. గతంలో 'కేశబ్ మేఘచంద్ర సింగ్' కేసులో ప్రస్తావించిన మూడు నెలల గడువు పూర్తి నిష్క్రియ ఉన్న సందర్భాలకు మాత్రమే వర్తిస్తుందని తిరుగుబాటు ఎంపీల తరపు న్యాయవాదులు తెలిపారు.

**నాలుగు వారాల సమయం కోరిన ఎంపీలు**

అనర్హత నోటీసులకు తిరుగుబాటు ఎంపీలు ఎప్పుడు సమాధానాలు ఇస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. టీఎంసీ తరపు సీనియర్ న్యాయవాది కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. ఎంపీలకు ఇప్పటికే ఆరు వారాల సమయం లభించిందని, ఇప్పుడు మరో నాలుగు వారాలు కోరుతున్నారని తెలిపారు. దీనిపై కోర్టు వారి అభ్యర్థనను తన ఉత్తర్వుల్లో నమోదు చేసింది. నాలుగు వారాల అనంతరం కేసును తిరిగి విచారించేందుకు తేదీని నిర్ణయించింది. స్పీకర్ పాత్రను జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ "అంఫిబియస్"గా అభివర్ణించారు. అంటే ఆయన ఒకవైపు సభకు అధ్యక్షత వహిస్తూనే, మరోవైపు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద ట్రైబ్యునల్ తరహా బాధ్యతను నిర్వహిస్తారని వివరించారు.

**విలీనం చెల్లుతుందా.. అనర్హత వస్తుందా?**

టీఎంసీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు తాము త్రిపురకు చెందిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరినట్లు ప్రకటించి, లోక్‌సభలో ప్రత్యేక గుర్తింపు కోరారు. ప్రస్తుతం వారు పార్లమెంట్‌లో ఎన్‌సీపీఐ గ్రూప్‌గా వ్యవహరిస్తూ ఎన్డీయే పార్లమెంటరీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. టీఎంసీ మాత్రం పార్టీ గుర్తుపై గెలిచిన ఎంపీలు మరో రాజకీయ వర్గంతో కలవడం ద్వారా పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్టేనని, ఇది పదో షెడ్యూల్ కింద అనర్హతకు కారణమవుతుందని వాదిస్తోంది. తిరుగుబాటు ఎంపీలు మాత్రం తమ చర్య చట్టబద్ధమైన విలీనమని చెబుతున్నారు. ఈ వివాదంపై స్పీకర్ నిర్ణయం కోసం సుప్రీంకోర్టు విచారణ కొనసాగుతోంది.



## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలకు పరిష్కార మార్గం

**అమరావతి:** అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తో పాటు రాష్ట్రస్థాయి కమిటీ భేటీలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. బోనాఫైడ్ ప్లాట్ కొనుగోలుదారులకు న్యాయం, బాండ్‌దారుల ధ్రువీకరణ, అగ్రిగోల్డ్ ప్లాంటేషన్ల ఆడిట్‌పై నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం 42,531 మంది బోనాఫైడ్ ప్లాట్ కొనుగోలుదారుల్లో 35,544 మందికి రిజిస్ట్రేషన్ పూర్తయినట్లు గుర్తించారు. వీరికి ప్రాధాన్యతనిస్తూ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఇంకా రిజిస్ట్రేషన్ పూర్తికాని 6,987 మంది వివరాలను పరిశీలించి తదుపరి దశలో పరిష్కరించనున్నారు. బాండ్‌దారుల వివరాల ధ్రువీకరణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నారు. అగ్రిగోల్డ్ ప్లాంటేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి విలువను పారదర్శకంగా అంచనా వేయాలని నిర్ణయించారు. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం

రాయలసీమలో హార్టికల్చర్ రంగాన్ని మరింత బలోపేతం చేసే భారీ ప్రాజెక్టుకు అక్టోబర్ 2న మదనపల్లెలో శంకుస్థాపన జరగనుంది. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. పూర్వోదయ పథకం కింద కేంద్రం రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడుల రూపంలో మరో రూ.60 వేల కోట్లు సమకూరనున్నాయి. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ప్రాజెక్టును అమలు చేయనున్నారు. కరువు ప్రాంతాల్లో హార్టికల్చర్‌కు ఊతమిస్తూ రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇదే కార్యక్రమంలో రిలయన్స్ ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. మరోవైపు సెప్టెంబర్ 29 నుంచి ఐదు రోజులపాటు చంద్రబాబు వరుస కార్యక్రమాల్లో పాల్గొంటారు. 29న కర్మయోగి మిషన్, ఉదయగిరి పల్లె పండుగ, 30న విజయవాడలో 24 వేల ఇళ్ల పట్టాల పంపిణీ, అక్టోబర్ 1న పింఛన్ల పంపిణీ, 2న స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర, 3న పాన్‌ఐఐటీ సదస్సులో పాల్గొననున్నారు.

### మేం ఉగ్రవాదులం కాదు..

## ఉగ్రవాద బాధితులం

**ట్రంప్‌పై ఇరాన్ అధ్యక్షుడు ఓ రేంజ్ కౌంటర్**

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పజెష్కియాన్ అమెరికాపై తీవ్ర ఆరోపణలు చేశారు. "అమెరికా అధ్యక్షుడు మమ్మల్ని ఉగ్రవాదులని పిలిచారు.. కానీ మేమే ఉగ్రవాదానికి బాధితులం" అని అన్నారు. యుద్ధం తొలి రోజున మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారని, అమెరికాఇజ్రాయెల్ దాడుల్లో పాఠశాల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వారి ఫొటోలను సభలో ప్రదర్శిస్తూ.. అమాయకులపై దాడులు జరిగాయని ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు జరిగినప్పుడు తమ దేశం అత్యంత శక్తితో ఆత్మరక్షణ చేసుకుందని పజెష్కియాన్ తెలిపారు.

**ఆంక్షలు పెరిగినా తలవంచం**

అమెరికా ఆంక్షలు, ఒత్తిడి, బెదిరింపులు పెంచినా ఇరాన్ ప్రతిఘటన మరింత బలపడుతుందని పజెష్కియాన్ స్పష్టం చేశారు. "మేమెప్పటికీ తలవంచం" అని ప్రకటించారు. ఇదే సమయంలో పజెష్కియాన్ ప్రసంగిస్తున్న సమయంలో అమెరికా ప్రతినిధి బృందం సభ నుంచి బయటకు వెళ్లింది. ఈ పరిణామం అమెరికాఇరాన్ మధ్య కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతలను మరోసారి ప్రపంచ వేదికపైకి తీసుకొచ్చింది. ట్రంప్ మంగళవారం యూఎన్ ప్రసంగంలో ఇరాన్‌పై కఠిన వైఖరి ప్రకటించిన మరుసటి రోజే పజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## కశ్మీర్‌పై ఓఐసీ వ్యాఖ్యలు

**మీకా హక్కు లేదన్న భారత్**




కశ్మీర్ అంశంపై ఇస్లామిక్ సహకార సంస్థ (ఓఐసీ) కాంటాక్ట్ గ్రూప్ చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా తిరస్కరించింది. కశ్మీర్ వ్యవహారం పూర్తిగా భారత అంతర్గత అంశమని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు భారత్‌లో అంతర్భాగాలని పేర్కొంది. రాజకీయ ప్రేరేపిత ప్రచారాన్ని పదేపదే ప్రస్తావించినంత మాత్రాన వాస్తవాలు మారవని తేల్చిచెప్పింది. ఇటువంటి వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం ద్వారా OIC విశ్వసనీయతపైనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

**ఓఐసీ ప్రకటనపై భారత్ అభ్యంతరం**

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెప్టెంబర్ 22న ఓఐసీ కాంటాక్ట్ గ్రూప్ సమావేశమైంది. అజర్‌బైజాన్, పాకిస్థాన్, సౌదీ అరేబియా, టర్కియే ఇందులో సభ్యులుగా ఉన్నాయి. 2025 మేలో భారత్‌పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణపై ఆందోళన ఓఐసీ ప్రకటనను భారత విదేశాంగ శాఖ "కల్పిత, ప్రేరేపిత ప్రచారం"గా అభివర్ణించింది. కశ్మీర్‌పై వ్యాఖ్యలు చేయడం కంటే పాకిస్థాన్‌కు ఉగ్రవాదంపై సలహా ఇవ్వాలని సూచించింది. ఉగ్రవాదానికి మద్దతు, ప్రోత్సాహం ఇచ్చిన చరిత్ర పాకిస్థాన్‌కు ఉందని భారత ప్రభుత్వం ఆరోపించింది. పాకిస్థాన్ నియంత్రణలోని ప్రాంతాల నుంచి వెలువడుతున్న ఉగ్రవాద ముప్పును ముందుగా పరిష్కరించుకోవాలని OICను కోరింది. భారత్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై ఎలాంటి రాజకీయ ప్రకటనలు చేసినా తమ వైఖరిలో మార్పు ఉండదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.



## తిరుమలలో శ్రీవారిని దర్శించిన భువనేశ్వరి

తిరుమల శ్రీవారిని నారా భువనేశ్వరి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. నైవేద్య విరామ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆమె శ్రీవారి మూలవిరాట్‌ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆమెకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల ఆలయంలో చేసిన ప్రత్యేక అలంకరణలను నారా భువనేశ్వరి ఆసక్తిగా పరిశీలించారు. ఆలయ అలంకరణలు ఎంతో ఆకట్టుకునేలా ఉన్నాయని ఆమె ప్రశంసించారు. అనంతరం శ్రీవారి మహారథాన్ని వీక్షించిన భువనేశ్వరి అక్కడ కొద్దిసేపు గడిపారు. మహారథం ముందు నిలబడి ఫొటో దిగారు. భక్తి వాతావరణంలో సాగిన ఆమె తిరుమల పర్యటనలో ఆలయ సంప్రదాయాలను పాటిస్తూ శ్రీవారి దర్శనం చేసుకున్నారు. బ్రహ్మోత్సవాల వేళ తిరుమలలో భక్తుల సందడి కొనసాగుతున్న సమయంలో భువనేశ్వరి స్వామివారిని దర్శించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వేంపల్లిలో ప్రజాప్రతినిధులకు ఘన వీడ్కోలు




వేంపల్లి మండల జడ్పీటీసీ, ఎంపీటీసీల ఐదేళ్ల పదవీకాలం ముగియడంతో ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులను ఎంపీడీవో, అధికారులు సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఐదేళ్ల పదవీకాలంలో మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చేసిన కృషిని అధికారులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం జరిగిన చివరి సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు తమ పరిధిలోని పలు సమస్యలను వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. పదవీకాలం ముగిసిన సందర్భంగా ప్రజాప్రతినిధులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీతో జ్ఞాపకాలకు శాశ్వత జీవం




ప్రొద్దుటూరులో ప్రపంచ ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. రామేశ్వరం రోడ్డులోని ఎంఎంటీ ఫంక్షన్ హాల్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఏఎస్పీ విభూకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫొటోలు జీవితంలోని మధుర జ్ఞాపకాలను శాశ్వతంగా నిలుపుతాయని, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సేవలు అభినందనీయమన్నారు. పేద ఫోటోగ్రాఫర్లకు నిబంధనల ప్రకారం ఇంటి స్థలాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ ప్రతినిధులు బ్యాంకు రుణాలు, మిక్సింగ్, సాంకేతిక అవసరాల కోసం 10 సెంట్ల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. ఏఎస్పీ విభూకృష్ణ ఫోటోగ్రఫీ ఓ నైపుణ్య కళగా అభివర్ణించారు. మొబైల్ ఫోన్లు, ఏఐ పెరుగుతున్నా ఫోటోగ్రాఫర్ల ప్రత్యేకత కొనసాగుతుందని తెలిపారు. కమిషనర్ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. అనంతరం ప్రముఖులను ఘనంగా సన్మానించారు.

# చీరాలలో శిలాఫలకాలపై రాజకీయ రగడ



చీరాల పట్టణంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలపై రాజకీయ వివాదం రాజుకుంది. అధికార పార్టీ నాయకులు 'శిలాఫలకాల రాజకీయం' చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నేతలు ఆరోపించారు. గత మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం మార్చితో ముగిసినా, అప్పట్లో మంజూరైన రోడ్లు, డ్రైనేజీ పనులను ఇప్పటివరకు ప్రారంభించకుండా, ఇప్పుడు వాటికే కొత్తగా శంకుస్థాపనలు చేస్తూ తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ యాక్ట్ 1965 ప్రకారం ప్రొటోకాల్ పాటించాల్సిన అధికారులు, కొన్ని కార్యక్రమాల్లో నిబంధనలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. చట్టంలో లేని 'ఎక్స్ కౌన్సిలర్', 'ఎక్స్ చైర్మన్' హోదాలను తెరపైకి తెచ్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం ప్రొటోకాల్ వర్తించే హోదాల్లో ఉన్నవారితోనే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను తొలగించాలని, ప్రొటోకాల్ ఉల్లంఘనపై అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు.

# పులివెందుల పేదల ఇళ్లకు హక్కులు



# ఎరువుల డీలర్లకు డీఏఈఎస్ఐ శిక్షణ



మహబూబాబాద్, సెప్టెంబర్ 19 (రాజ్య సంస్కరణ ప్రతినిధి): డీఏఈఎస్ఐ (డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్) శిక్షణ తరగతిని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌చంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఏఈఎస్ఐ కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఎరువుల డీలర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఏఓ తిరుపతిరెడ్డి, డీఈఎస్ఐ కార్యక్రమం ప్రెసిడెంట్ రాంచందర్‌రావు, కేవీకే మల్యాల డాక్టర్ సుహాసిని పాల్గొన్నారు. డీఏఈఎస్ఐ శిక్షణ పొందుతున్న ఎరువుల డీలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.



బృందాలు
ర్ ట్యాక్స్,
చి అర్హతను
ట్టబద్ధమైన
వాదేవీలు,
బీటెక్ రవి
సమన్వ
ప్పారు.



పులివెందులలో మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ చేరికలు ఊపందుకున్నాయి. జెండామాను వీధికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. టీడీపీ నాయకుడు తూగుట్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండామాను చిన్నతో పాటు సుమారు 50 కుటుంబాలు టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) సమక్షంలో పార్టీలోకి వచ్చాయి. వారికి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు పార్టీకి బలాన్నిచ్చాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పార్టీకి పెరుగుతున్న స్పందనకు చేరికలు నిదర్శనమని అన్నారు. పార్టీలో చేరిన వారు టీడీపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మద్దూరు వెంకట్రామిరెడ్డి, మహబూబ్ బాషా, గడ్డం అమర్నాథ్ యాదవ్, అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి, నల్లాగారి భాస్కర్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ లో సాయికుమార్ సత్తా



వినుకొండ ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి దేవళ్ల సాయికుమార్ బాల్ బ్యాడ్మింటన్ లో ప్రతిభ చాటాడు. మర్కాపురంలో ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగిన 11వ ఏపీ స్టేట్ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బెస్ట్ ప్లేయర్ అవార్డుతో పాటు మూడో స్థానం సాధించాడు. ఈ ప్రతిభతో ఏపీ తరఫున జాతీయ సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికయ్యాడు. వచ్చే నెల 3 నుంచి ఛత్తీస్ గఢ్ లో జరిగే జాతీయ పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను సాయికుమార్, కోచ్ జూనా నాయక్, ప్రిన్సిపాల్ వై.రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సాయికుమార్ విజయాలను తెలుసుకున్న మంత్రి సవిత అతడిని అభినందించి కొత్త దుస్తులు అందజేసి సత్కరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సాయికుమార్ కు శిక్షణ అందించిన కోచ్ జూనా నాయక్, ప్రిన్సిపాల్ వై.రమేశ్ ను కూడా మంత్రి అభినందించారు.

# ఆలయ భూముల వేలానికి అడ్డంకి అరెస్ట్



ద్దుటూరులో ఆలయ భూముల వేలంపాటను అడ్డుకునేందుకు ప్రయత్నించిన రౌడీషీటర్ పాతకోట వినోద్ కుమార్ రెడ్డిని వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వరస్వామి ఆలయ భూముల వేలంపాట బుధవారం మధ్యాహ్నం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈవో శ్రీధర్ అభ్యర్థనతో ఇన్ స్పెక్టర్ టీవీ కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన వినోద్ కుమార్ రెడ్డి పోలీసులను దుర్భాషలాడి, సిబ్బందిని నెట్టివేసినట్లు పోలీసులు తెలిపారు. వేలంపాట నిలిపివేయాలని హెచ్చరించడంతో పాటు ఈవోపై దాడికి యత్నించినట్లు పేర్కొన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో పెద్ద రాయితో హెడ్ కానిస్టేబుల్ దస్తగిరిపై దాడికి ప్రయత్నించగా, ఆయన తప్పించుకున్నారు. అనంతరం పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. వినోద్ పై ఇప్పటికే తాలూకా పోలీస్ స్టేషన్ లో రెండు, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు ఉన్నట్లు వెల్లడించారు. విధులకు ఆటంకం, దాడికి యత్నం ఆరోపణలపై కేసు నమోదు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ విబు కృష్ణ హెచ్చరించారు.

# కలిమిశ్రీకి ఆదిత్య సాహితీ సేవా పురస్కారం



పిఠాపురం మహారాజా 141వ జయంతి సందర్భంగా అందజేయనున్న తొలి 'ఆదిత్య-పిఠాపురం మహారాజా సాహితీ సేవా పురస్కారానికి' మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ ఎంపికయ్యారు. ఆదిత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో అక్టోబర్ 5న పిఠాపురంలో జరిగే వేడుకల్లో ఆయనను రూ.10 వేల నగదు పురస్కారంతో సత్కరించనున్నారు. మూడు దశాబ్దాల పత్రికారంగ అనుభవం, రెండు దశాబ్దాల సాహితీ సేవలను పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది. 'ప్రణామం', 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు', 'కృష్ణాతీరం కవితాహారం', 'సృజనోత్సవం' వంటి కార్యక్రమాల ద్వారా కవులను ప్రోత్సహిస్తూ, సాహిత్య రంగంలో కొత్త వేదికలను నిర్మించడంలో కలిమిశ్రీ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంది. ఇటీవల 'నవమల్లెతీగ' మాసపత్రిక 100వ సంచికను ప్రత్యేకంగా వెలువరించి తొలి ప్రతిని సీఎం చంద్రబాబుకు అందజేశారు.

# తలుపునూరు విలీనం కోసం పోరాటం ఉధృతం



